


శ్రీ షిర్డీ సాయిబాబా



ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

# శ్రమతో సేవ – సేవతో కైవల్యం

మాస పత్రిక

**నేపథ్యం: సాధన: విశ్వాసము - అనుగ్రహము**

**వ్యవస్థాపకులు** : శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్
**ఎడిటర్** : గొర్తి సాయి సుబ్రహ్మణ్యం
**సంపుటి** : 01 **సంచిక**: 02 06September2017

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన “శ్రమతో సేవ – సేవతో కైవల్యం” ను అనుసరించి మా జన్మలు ధన్యము గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి వాచా బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

**శ్రీ సుబ్బరామయ్య మాస్టర్ ప్రవచనం**

http://saimastersevatrust.org/Speeches/Faith.mp3
మనకు, ఇతరులకు జరుగు స్వామి అనుభవాలను బాగా గమనించి హృదయగతం చేసుకుంటే మన విశ్వాసం దృఢమవుతుందని చెపుతున్నారు

ఏక ఏవ పరోబంధు: విషమే సముపస్థితే – గురుస్సకల ధర్మాత్మా తస్మై శ్రీ గురవే నమః

## సాధన: విశ్వాసము - అనుగ్రహము

శ్రీ సార్, "వాళ్ళు ఉండేదానిబట్టిగదయ్యా మనముండేది" అనే చిన్న పుస్తకంలో శ్రీ స్వామివారిపై విశ్వాసం ఎంతటి ఫలితాన్ని ఇస్తుందో శ్రీ సద్గురినిపై విశ్వాసం ఉంచినవారి సర్వ భాద్యతలు ఆసద్గురువు ఎలా వహిస్తారో తెలియజేసారు. విశ్వాసాన్ని అనుసరించే శ్రీ సద్గురువుయొక్క కృప అనుభవaమౌతుంది అనడానికి శ్రీ అవధూత లీలలో తుదిమాటగా "వాళ్ళుండేదాన్నిబట్టి గదయ్యా మనముండేది" అనె శ్రీ స్వామి వాక్యం శ్రీ స్వామివారే స్వయంగా వివిధ భక్తులకు వివిధ రీతులలో వారి కృప అభయం అనుభవం అవడంగూర్చి ప్రశ్నించిన భక్తునితో ఈ వాక్యాన్ని తెలియబరిచారని గుర్తింపజేసారు. దీనికి ఎన్నో నిదర్శనాలు ఎందరో మహాత్ముల, భక్తుల చరిత్రలలో చూడవచ్చు. గోపబాలురు, గోపికలు, నర్సీమెహతా దగ్గరనుండి శ్రీ రోశిరెడ్డిగారు, శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత అనుభవాలవరకూ సద్గురునిపై విశ్వాసం ఎంతటి మహత్తర మార్పు తేగలదో, ఎంతటి కష్టసాధ్యమైన పనినైనా అవలీలగా చేకూర్చి, అభయము, మనసుకు ప్రశాంతత ఇవ్వగలరో తెల్పుతాయి.

శ్రీ సార్ జీవిత విధానంలో ఉన్న ఇటువంటి సన్నివేశాలను కొన్నింటిని స్మరించుకుందాము.

1. శ్రీ సార్‌కు వారి ఊరిలో ఒకరితో ఇంటి స్థలంవద్ద వివాదం ఏర్పడినప్పుడు ఆ వ్యక్తి అన్యాయంగా స్థలమాక్రమిస్తే సార్ వారితో దెబ్బలాటకు దిగుటకు మారుగా ఊరి వెలుపలి శివాలయమునకు వెళ్ళి అచట ధర్మంగూర్చి భవంతునితో ఎన్నోరోజులు ఏకాంతంలో తగవులాడిన విషయం శ్రీ సార్‌కు ధర్మంపై భగవంతునిపై గల విశ్వాసాన్ని తెల్పుతుంది.
2. శ్రీ రామకృష్ణ పరమహంస పుస్తకంలో "భగవంతునిగూర్చి ఏడ్చేవారేరి? అందరూ భార్యాబిడ్డలు లేదా సంపదలు తదితరాలగూర్చి ఏడ్చేవారే!" అన్నమాట చదివినతర్వాత కొన్ని రోజులు ఏకాంతంలో భగవంతునికై పరితపించిన శ్రీ సార్ వైనం మనకు, మహాత్ముల మాటలపై భగవంతునిపై సార్‌కు గల విశ్వాసాన్ని తెలుపుతుంది.

3. శ్రీ మస్టారి మాటను అనుసరించి ఇంటిలో, గుడిలో సత్సంగం చెయ్యడం, విరామ సమయమంతా స్వామివారివద్ద గడపడం, మూడు సంవత్సరాలపైగా ధ్యానం అభ్యాసం పట్టు విడవకుండా అనుభవం వచ్చేంతవరకూ చెయ్యడం - శ్రీ మాస్టారిపై సార్‌కుగల విశ్వాసాన్ని తెలుపుతాయి.

4. శ్రీ స్వామివారివద్ద అనుభవమయ్యాక, ప్రతి చిన్న విషయం శ్రీ స్వామివారిపై ఆధారపడడం శ్రీ స్వామిపై సార్‌కుగల విశ్వాసాన్ని తెలుపుతుంది. ఉదాహరణకు స్థలం విషయం గురించి స్వామి చీటీలు అనుసరించి ఎన్నో సంవత్సరాల తరువాత మాత్రమేఅమ్మితే 20 లక్షలు లాభం వచ్చింది.

# సాధన: విశ్వాసము - అనుగ్రహము

5. శ్రీ సార్ అబ్బాయి శ్రీ శేషయ్య విషయం స్వామివారికి నివేదించగా, అతని బాధ్యతను స్వామి వహిస్తానని ఆశీస్సులను ఇచ్చారు. అప్పటినుండి శ్రీ సార్ అతని విషయమై నిశ్చింతగా ఉంటూ శ్రీస్వామి సేవలో తను మన ధనాలను అర్పించారు.

6. శ్రీ సార్‌కు స్వామి ఇచ్చిన సూచనలను స్వప్న సందేశాలను, శారీరక, మానసిక, వాచక స్థాయిలలో పూర్తిగా పాటించడం. (ఉదాహరణకు: ఆహార నియమం, ఉప్పు, పులుపు, కారం, నూనె తినకుండడం తుది శ్వాస వరకూ ఆచరించడం; ఇది కేవలం నియమంగానే గాక తన శారీరక స్థితి శ్రీస్వామివారి ఈ నియమాధీనంలో ఉందన్న అనుభవం పొందడం. అలాగే గొలగమూడి నివాసం, వాలంటరీ రిటైర్‌మెంటు, సార్ అన్నం సారే వండుకుని తినడం మొదలుగునవి) వీటి వివరణ సార్ వ్రాసిన "గురు స్థుతి" పుస్తకంలో చూడవచ్చు.

ఇంతగా విశ్వాసం కలుగుటకు శ్రీ సార్ వాచానూ, ఇతరుల, తన అనుభవాలద్వారానూ చెప్పిన కారణం: పుణ్యమే. దాని వివరణ "పరపీడనం పాపం, పరోపకారం పుణ్యం." భగవద్గీతలోని “దేవ ద్విజ ప్రాజ్ఞ్య పూజనమ్” దీనికి వివరణ. పుణ్య కర్మలకు ప్రత్యక్ష నిదర్శనాలు సార్ చిన్నప్పటి అనుభవాలు - గురుస్థుతిలో వ్రాసినవి కొన్ని. "పూర్వం" అంటే ఎప్పుడో కాదని, కను రెప్పపాటు సమయం ముందు అని సార్ వివరణ. శ్రీ సాయి కూడా, నీ పూర్వ పుణ్యం గొప్పదని, విజయానందులవారి సన్నివేశంలో చెప్పడం, శ్రీ సిద్ధారూఢ స్వామి పుణ్యంపైనే సర్వమూ ఆధారపడుతుందనడం దీనికి అనుసంధానాలు. అయితే శ్రీ మాస్టారు ఇంతటి పుణ్యం శ్రీ మహాత్ముల సాంగత్యంలానైనా, మరోవిధంగానైనా లభించినప్పుడు కేవలం భోగాలకు వెచ్చించక, దానిని సద్వినియోగం చేసుకోవాలని "శ్రీసాయి ప్రబోధామృతం"లో చెప్పడం మనకు హెచ్చరిక.

ఈ విధంగా సద్వినియోగం చేసుకోవడం శ్రీ సార్ జీవితంలో చూడవచ్చు. అవధూతలీల గ్రంథం శ్రీ స్వామివారి మొదటి ఆరాధనకల్లా ప్రచురింప బడాలని మానవాతీత శ్రమ చేసారు. అప్పట్లో శ్రీ సార్ కలిచేడులో ఉద్యోగం, గొలగమూడి నివాసం, రాత్రి స్వామి సన్నిధి తప్పక చేరాలన్న నియమం ఉన్నా ఉదయం 4-6 స్వామి సమాధి మందిర విధులు, 6-9 కలిచేడు ప్రయాణం, 9-5 ఉద్యోగ నిర్వహణ, 5-9 ఒంగోలు ప్రయాణం, 9-12 శ్రీ భరద్వాజ మాస్టారివద్ద అవధూతలీల పుస్తక ఎడిటింగ్, 12-2 గొలగమూడి రాత్రి నిద్రకు రావడం, 2-4 "నిద్ర". ఇలా మూడు నెలలు నిర్విరామంగా శ్రమించారు. ఎంతటి విశ్వాసమూ కార్యదీక్ష ఉంటే ఇది సాధ్యమో ఊహించగలము. ఆ విశ్వాసానికి శ్రీ స్వామి కృప, అనుభవము: శ్రీ సార్ మూడు నెలలు నెల్లూరు నుండి గొలగమూడికి ముళ్ళపొదలు, అడవిగుండా సైకిలుపై గాఢాంధకారములో వస్తూ పోతూ ఉన్నా, ఈ సార్ దీక్ష పూర్తయ్యేవరకూ సైకిలుకు పంక్చర్లు అయి ఉన్నా గాలి పోలేదు. ఈ కార్య సాధన అనంతరం సైకిల్‌షాపుకు తీసుకుని వెళితే, 19 పంక్చర్లు ఉండడం. ఇన్ని ఉన్నా, అన్నాళ్ళు ఏ ఇబ్బంది లేకుండడం శ్రీ స్వామి అనుగ్రహమే. దీనినిబట్టి మనకు విశ్వాసం సరి అయినదే అయితే అది కార్య దీక్షను ప్రేరేపిస్తుందని, అట్టి విశ్వాసము కార్య దీక్ష తోడైనప్పుడు అహంకారం, అపనమ్మకం, బద్ధకం, సంశయం అనే గొడుగులు తొలిగి మనకు గురు కృప భగవత్ కృప అనుభవమౌతుందని తెలుపుతున్నారు.

శ్రీ సార్ వాచాను, ఒక లెటర్ ద్వారాను: "విశ్వాసమే మొదట రావలసిన పరిణితి" అని, అట్టి సరి అయిన విశ్వాసము శ్రీ స్వామివారి వంటి సద్గురువుపై ఉంటే అవసరమైన ఆచరణనుకూడా మనచేత చేయిస్తుందని, అవి జరుగుతుంటే శరణాగతి కుదురుతుందని, అట్టి శరణాగతిలో ఒకసారి ఉండి తర్వాత ఫ్రీగా ఉండే తత్వాన్ని మరుపును వదలి ఎప్పుడూ నిలిచి ఉండాలని భోదించారు. శ్రీ భరద్వాజ మాస్టారు, శ్రీ సార్ కూడా విశ్వాసంతో చేస్తూ ఉంటే సరిపోతుందా అని అడిగి, "అవగాహనతో కూడిన విశ్వాసం ముఖ్యము" అని హెచ్చరించారు. ఏమా అవగాహన? అని అడిగి, భగవంతుడు సద్గురువు సర్వజ్ఞుడు, సర్వ సమర్థుడు, సర్వవ్యాపకుడు అన్న అవగాహన మన ప్రతి ఆలోచనను చేతలను గుర్తిస్తూ ఫలితమిస్తాడు, మనకు రెడీనెస్ ఉంటే ఆత్మప్రేరణాధికారియై సన్మార్గములో నడిపిస్తారు అన్న అవగాహన అని చెబుతారు. శ్రీ సార్ ఎందరో సమస్యలకు అగ్నిగుండములో కొబ్బరికాయతో స్వామి ప్రదక్షిణలు, పారాయణ, సన్నిధులతో పరిష్కారం చెప్పడం విశ్వాసానికి ఒక పార్శ్వం అయితే ధర్మాధర్మాల యుద్ధం వచ్చినవారితో మన ఇద్దరి చేయి స్వామి అఖండ దీపంలో పెడదాము, నాది అధర్మమైతే నా చెయ్యి కాలుతుంది అనడం మరో పార్శ్వము.

- సంపాదకులు

# నగేష్ అను స్వామి భక్తుడు శ్రీ సుబ్బరామయ్యగారికి వ్రాసిన ఉత్తరం

13-02-06





Hyderabad.

డియర్ సర్,
నమస్కారములు. మీరు క్షేమంగా ఉన్నారో లేదో తెలియదు .నేను మాత్రం లేను.
కనీసం మనస్ఫూర్తిగా నవ్వటం కూడా చేయలేకపోతున్నాను.మీతో సహా అందరూ నాకు 'దూరంగా' ఉన్నారు.మీమీద చాలా కోపం వచ్చింది .మనస్సు తీవ్రంగా చలిస్తుంది.అసలు పారాయణ చేయబుద్ధి కావటం లేదు.
ఎంతైనా సరే ఇమ్మని C.A. FIRM కి వెళ్ళినా job దొరకలేదు.
మీరు చెప్పినవి ఒక్కటీ జరుగలేదు .
Exam తప్పక పాస్ అవుతనానని అన్నారు
Course చెయ్యమన్నారు. మీరు ఇచ్చిన డబ్బులు కూడా వారు తీసుకుని నెల రోజులు గడిచినా start చెయ్యలేదు సరికదా తిరిగి return చెయ్యమన్నారు . ఇప్పుడు మరి ఆ institution ను ఎలా నమ్మను ?
ఇదంతా నా 'ఖర్మ' అని ఎంత కాలం అనుకోవటం ?
అన్నీ 'ముందు నిర్ణయసారమే జరుగుతాయంటే' మరి సద్గురువుల అనుగ్రహం కూడా అంతేనా ?అలా అయితే స్వప్రయత్నం ఎందుకు ? పారాయణలు , పూజలు చేయటం కూడా ముందు నిర్ణయం ప్రకారం జరుగుతుంటాయా ?
కేవలం అనుగ్రహం నమ్మకం ఉంటేనే వస్తుందా ? లేకపోతే రాదా ? ఏ basis పై నమ్మాలి ?
అంతా ముందు నిర్ణయమైతే అసలు పూజలు ఎందుకు చెయ్యడం ?
కేవలం మంచిగా ఉంటేనే కృప ఉంటుందా ? ' పొయ్యే వారిని పోనిచ్చే వారు ' గురువు ఎలా అవుతారు ?
నాకు మీ మీద భయం , భక్తీ లేవు. మీ మనసు బాధ పెట్టినా క్షమించనవసరం లేదు.
నమస్కారములతో ,
నాగేష్ .

My address :
K. NAGESH
H.NO. 7-1-632/120/10
BAPU NAGAR
NEAR HANUMAN TEMPLE
S.R.NAGAR
HYDERABAD - 38


# శ్రీ సుబ్బరామయ్యగారు నగేష్ కి వ్రాసిన ప్రత్యుత్తరం





గొలగమూడి,

18-02-06



ॐ page I గొలగమూడి 18-2-06

Dear Nagesh!

నీ ఆవేదనా పూరితమైన letter అందినది.

P.T.O.





గొలగమూడి,

18-02-06

ఈ కథలో జరుగు ఇంతవరకే. మిగిలిన దానిని
రేపు వ్రాసే ప్రయత్నం చేస్తాను.

Page 2

ప్ర (1) అన్నీ ముందు నిర్ణయానుసారమే జరుగుతూ ఉంటే మరి సద్గురువుల అనుగ్రహం కూడా ఉందేనా?

Ans:- అనుగ్రహం ఎప్పుడూ ఉంటుంటుంది. ముందు నిర్ణయం చేసుకునే నిర్ణయం ఉంటూ చేసు. ఆ అనుగ్రహం మనకు తెలీకుండా మన అహం అనే గోడను అడ్డం పెడుతుంటాం. నేను ప్రయత్నం చేశాను గనుక రావాలని అనుగ్రహమే చేయాలి అనుకోవడం గొప్ప అజ్ఞానం. మనకెప్పుడూ ఏది మంచిదో అదియే చేస్తారు గానీ మనం కోరినవన్నీ గాదు గదా!

ప్ర (2) స్వప్రయత్నం ఎందుకు?

Ans:- నా ప్రయత్నం సఫలమయితే ఆనందంలో గంతులు వేయను. విఫలమైతే క్రుంగిపోను. విఫలమైనప్పుడు ఆ విధంగా అర్పితం గాను, శాంతంగా శ్రమ దాదాపు మనకు తర్కి తెలిసిన ఆనందం అని భావించాలి గాని క్రుంగిపోవడం విజ్ఞుల లక్షణం కాదు.

ప్ర (3) పారాయణాలు, పూజలు చేయడం కూడా ముందు నిర్ణయం ప్రకారం జరుగుతుంటాయా?

Ans. అంతా ముందు నిర్ణయమే - అలా కాకుంటే అందరూ మనం పారాయణ పూజలు చేయడం లేదు గదా. 100 మందికి చెప్పినా చేయరు కదా:- నేనే. 3 నెలలు పారాయణ చేశాను. ఈ 3 నెలలూ నాకు తెలియకనే పుస్తకము పెట్టి పారాయణ పూజ చేశాను.

ప్ర (4) కేవలం అనుగ్రహం నమ్మకం వల్లనే వస్తుందా? లేకపోతే రాదా? ఏ Basis పై నమ్మాలి?


అనుగ్రహాలు[3] → నమ్మకాలు[2] - పుణ్యము[1] - పుణ్యముంటే నమ్మకం కుదురుస్తుంది — అనుగ్రహం కల్గుతుంది - చూడని నమ్మిన వారికంటే చూడక నమ్మిన వారు ధన్యులు అన్నది ఏసు. చూడక నమ్మిన వారికి Basis అక్కర లేదు పుణ్యాన్ని బట్టి simple గా నమ్మేస్తారు.

# శ్రీ సుబ్బరామయ్యగారు నగేష్ కి  వ్రాసిన ప్రత్యుత్తరం




గొలగమూడి,

18-02-06



Page 3

[illegible]

Man must be the Master of his Senses but not the Slave of his Mind.

[illegible]


What a wonderful Statement ?

# శ్రీ సుబ్బరామయ్యగారు నగేష్ కి వ్రాసిన ప్రత్యుత్తరం




గొలగమూడి,

18-02-06



# శ్రీ సుబ్బరామయ్యగారు నగేష్ కి వ్రాసిన ప్రత్యుత్తరం



గొలగమూడి,

18-02-06

Dear Nagesh !

ఆవేదనపుర్వకమైన నీ లెటర్ అందినది. నీవు ఆవేదనలో అలా వ్రాసావు కాని ఆ ప్రశ్నలకు నీకు సమాధానములు తెలియక కాదు అని నాకు బాగా తెలుసు. నీవు కోరినట్లు నేను టెంకాయ శ్రీ స్వామి వారి ధునికి సమర్పిస్తాను కాని నీవు వ్రాసిన ప్రార్ధన మాత్రం చెయను. అంత పొదవు ప్రార్ధన ఎపుడూ చెయకుడదు. హిరణ్యకశిపుదు తన తెలివినంత ఉపయోగించి వరమడిగాడు.
మానవులచేత, ఇతర ఆయుధములచేత, భూమిమీద, ఆకాశములోనూ, నీటిలోనూ, పగలు, రాత్రి నాకు చావులేకుండా వరమియ్యమన్నాడు. నరుడు జంతువు కాని రూపం, ఆయుధాలు లేకుండా గోళ్ళతోనూ, భూమి ఆకాశము కాకుండా సంధ్యా సమయంలో సంహరింపబడ్డాడు. గనుక ప్రార్ధన ఎప్పుడూ సాధ్యమైనంత చిన్నదిగా ఉంటే మంచిదంటారు. నాకు శ్రేయస్కరమైనదే చేయి ప్రభూ అని గాని, నా జీవితం మీ చేతిలోకి తీసుకుని నన్ను సంపూర్ణ శరణాగతి చేయించండి అనిగాని, నన్ను మీ సంకల్పానుసారం నిరంతరము నడిపించండి అనిగానీ చెయ్యాలంటారు. నా మట్టి బుర్రకు ఆర్గ్యూ చేయడం చేతగాదు. సరేనని నమ్మేస్తాను. ఇప్పుడు నీ ప్రశ్నలకన్నింటికీ మొదట సమాధానాలిచ్చి, తర్వాత నేను నా అభిప్రాయాలు వ్రాస్తాను. ఇంత పొడవు లెటరా అని చించి పారవేయ్యవద్దు.

చివర ఒక మాట వ్రాసావు దొరా! "మీకు శక్తి లేకుంటే ఈ ప్రార్ధన చెప్పి ధునిలో కొబ్బరికాయ వేయండి" అని వ్రాసావు. నాకు శక్తి ఉందని నీకు నీవే తలచావా? లేక పిచ్చి వాళ్ళెవరైనా చెప్పారా? నాకు శక్తి ఉందనుకునేవాళ్ళంతా 100% పిచ్చివాళ్ళని నమ్ము.

ఈరోజుకు ఇంతవరకే, మిగిలిన దానిని రేపు వ్రాసే ప్రయత్నం చేస్తాను.

ప్ర 1. అన్నీ ముందు నిర్ణయానుసారమే జరుగుతాయంటే మరి సద్గురువుల అనుగ్రహం కూడా అంతేనా?
ఆన్సర్: అనుగ్రహం ఎప్పుడూ ఉంటుందట. ముందు నిర్ణయం, వెనుక నిర్ణయం అంటూ లేదు. ఆ అనుగ్రహం మనకు దక్కకుండా మన అహం అనే గొడుగు అడ్డుందంటారు. నీకు ప్రస్తుతం ఉద్యోగం రాలేదని అనుగ్రహమే లేదని అనుకొనడం గొప్ప అజ్ఞానం. మనకెప్పుడు ఏది మంచిదో అది చేస్తారుగానీ మనం కోరినవన్నీ కాదు కదా?

ప్ర 2. స్వప్రయత్నం ఎందుకు?
ఆన్సర్: నీ ప్రయత్నం సఫలమైతే ఆనందంతో గంతులు వేయకు. విఫలమైతే క్రుంగిపోకు. విఫలమైనప్పుడు ఆ విధంగా ఆర్ధికంగానూ, శరీరక శ్రమద్వారానూ మన కర్మ క్షాళన అయిందని భావించాలి గానీ క్రుంగిపోవడం విజ్ఞుల లక్షణం కాదు.

ప్ర 3. పారాయణలు పూజలు చేయడంకూడా ముందు నిర్ణయం ప్రకారం జరుగుతుంటాయా?
ఆన్సర్: అంతా ముందు నిర్ణయమే - అలా కాకుంటే అందరూ పారాయణాలు పూజలు చేయడం లేదు గదా. మన 100 మార్లు చెప్పినా చేయరు. ఉదా: నేనే. 8 నెలలు పాడు చేసాను. ఈ 8 నెలలలో నాకు తెలియకనే పుణ్యం పెరిగి పారాయణ, పూజ చేసాను.

ప్ర 4. కేవలం అనుగ్రహం నమ్మకముంటేనే వస్తుందా? లేకపోతే రాదా? ఏ బేసిస్ మీద నమ్మాలి?
ఆన్సర్: 3. అనుగ్రహము <--- 2. నమ్మకము <-- 1. పుణ్యము. పుణ్యముంటే నమ్మకమొస్తుంది. అనుగ్రహం కల్గుతుంది. చూచి నమ్మిన వారికంటే చూడక నమ్మినవారు ఘనులు అన్నారు క్రీస్తు. చూడక నమ్మేవారికి బేసిస్ అక్కరలేదు. పుణ్యాన్ని బట్టి సింపెల్గా నమ్మేస్తారు.

# శ్రీ సుబ్బరామయ్యగారు నగేష్ కి వ్రాసిన ప్రత్యుత్తరం




ప్ర 5. అంతా ముందు నైర్ణయమైతే అసలు పూజలు చెయ్యటం ఎందుకు?
ఆన్సర్: పూజలు చేయడం - మనం కోరినవి పొందేందుకు - అని ఎవరు చెప్పారు? ఏ గ్రంథంలో ఉంది? నీ భావం తప్పు. నా నమ్మకం -- పూజ అంటే ఏమిటి -- ఎలా చేయాలి? నీవు వ్రాస్తే ఆ తర్వాత నేను వ్రాస్తాను.
కృప పొందేందుకు అహంకారం అనే గొడుగు తీసేస్తే, కృప అనే జల్లు మనపై వర్షిస్తుంది. సర్వస్య శరణాగతి కోరుచున్నాడు అది చేయాలి. ఏది ఎవరికి ఎప్పుడు ఇవ్వాలో సర్వేశ్వరునకు బాగా తెలుసు. అంతవరకూ నిస్పృహ పడకుండా ఆయనను స్మరిస్తూ ఉండాలేగానీ బాధ పడుతూ ఉన్నా అంతకాలం ఉండాలి. నవ్వుతూ ఉన్నా ఉండాలి. సంతోషంగా ఉంటే పోతుంది గదా?

ప్ర 6. పొయ్యేవ్వరిని పోనిచ్చేవారు గురువులు ఎలా అవుతారు?
ఆన్సర్: ఎందుకు కారు? అందరినీ ఒకే విధంగా సృష్టిస్తే పోలేదా అని నివనవచ్చు. సృష్టి ఆయన క్రీడ. సృష్టిలో మానవునకు 1. విచక్షణ, 2. స్వేచ్ఛ రెండూ ఇచ్చారు. విచక్షణ లేకుండా స్వేచ్ఛనే ఉపయోగిస్తే కష్టపడుతారు. విచక్షణతో man must be the master of his senses but not the slave of his mind అంటారు పెద్దలు. విచక్షణ లేకుండా స్వేచ్ఛనే ఉపయోగిస్తే పొయ్యేవాళ్ళను పోనిస్తారు.

ప్ర 7. నాకు తిరుగులేని నిదర్శనమిచ్చారు. ఇది నిజమే. అదికూడా నేను ఏమాత్రం ప్రార్ధన చెయ్యకుండా. వారు ఇప్పుడు ఏమి చేస్తున్నారు? ఎందుకు ఆలస్యం?
ఆన్సర్: నిద్రపోతున్నాడనుకుందామా? కొలిమిలో పెట్టాక impurities పూర్తిగా పోకుండానే తీసేస్తే మరలా కొలిమిలో వేయాలి. అందుకని చూస్తున్నాడేమో? ఆలస్యం, అజాగ్రత్త ఎంత బాధ తెస్తాయో నీకెలా తెలుస్తాయి?

ప్ర 8. టైం రావాలంటే - సర్వ సమర్ధతకు అర్ధం ఏమిటి?
ఆన్సర్: సర్వసమర్ధత్వం అంటే కర్మ క్షాళన కాకుండానే వెంట వెంటనే మనం కోరినవన్నీ ఇచ్చేస్తుండాలా? What a wonderful statement.

ప్ర 9. మీ మాటలు విని పొరపాటు చేశానా? లేక సరిగా అర్ధం చేసుకోలేదా ? లేక ఆచరించ లేదా?
ఆన్సర్: నేను sugget చేశాను. వెంకటేశ్వరరావును గైడెన్స్ తీసుకోమనాను. కానీ వెంటనేన నిన్ను చేసే job వొదిలి రమనమని వ్రాసానా. నీ పరిస్థితి ఈ పీరియడ్ లో అలా జరగాలని ఉంది. జరుగుతుంది. చింత పడవద్దు, దిగులు పడవద్దు. హాయిగా టీ.వీ. లో ఆట చూస్తునట్లు జరిగేదంతా చూస్తుండు.

ప్ర 10. మీకు శక్తి లేకపోతే, మీ మీద మీకు నమకముంటే నా లోపాలు సర్దుకొనే కొనే శక్తి ని ఇమ్మని, బుద్ధినిమ్మని, వివేకం ఇమ్మని, విశ్వాసం ఇమ్మని స్వామి ధునిలో ఒక కొబ్బరికాయ వేయండి .
అన్సార్: నాకు శక్తీ ఉందని నేను సర్వసమర్ధుడనని నీకునమ్మకం ఎలా కుదిరింది. ఎవరు చెప్పారు. అంతా మీ బ్రమ. తెలివి తక్కువ. Mis-understanding చేసుకున్నావు. ఎప్పుడూ భగవంతుని నమ్ము.
తుచ్ఛమైన నాలాంటి మానవులను నన్నేకాదు. ఎవరిని విశ్వసించవద్దు. ఇంత పొడవైన ప్రార్ధన కాకుండా “నగేష్ కు ఏది మంచిదో అది చేయండి” అని టెంకాయ శ్రీ స్వామి వారికి సమర్పిస్తాను. ఆ ఆఫీస్ వారు నికేమైనా రసీదు ఇచ్చారా ? డబ్బులు వారికీ ముట్టినట్లు. అలా అయితే S.P ని కలిసి help అడగవచ్చు. ఫోన్ ద్వారా తెలుపు.

శ్రీ స్వామి వారి ఆశిస్సులు సదా మీ కుండాలని ప్రార్ధిస్తూ

మీ
సుబ్బరామయ్య
19-02-06.

# తర్వాతి కాలంలో శ్రీ సుబ్బరామయ్యగారు గురించి నగేష్ పంచుకున్న అనుభవాలు

5-09-2017

నేనంటే దేవుడికి చాల ఇష్టం అని నాకు చాల నమ్మకం..దేవుడి కంటే గురువే ఎక్కువని చెప్పారు శంకరాచార్యులు. మరి గురువుకి నేనంటే ఇష్టం కాదా ?

నేను మిలరేపా ని కాదు , కాని నా గురువుగారైన సుబ్బరామయ్య సర్ మాత్రం ఖచ్చితంగా 'మార్పా' నే. అందులో సందేహం లేదు. సర్ నాకు వ్రాసిన లెటర్ లో చూడక నమ్మిన వారు ఘనులు అన్నారు. కాని నన్ను "ఎవ్వరినైనా సరే టెస్ట్ చేసి నమ్మమని" చెప్పారు. ఒక సారి నమ్మినతరువాత వెనక్కి తిరిగి చూడవద్దు అన్నారు.

సర్ కృపతో తనంత తాను వ్యక్తం చేసుకున్నారని నా నమ్మకం .

సర్ ని నేను నమ్మటం లో సర్ ఇచ్చే మహిమలు , నిదర్శనాలు మాత్రమే కాకుండా , సర్ జీవన విధానం , సర్ దైవీ సంపత్తి కూడా కారణం. ఎందుకంటే సత్కర్మాచరణ , నిష్కామ కర్మ ( ఏమీ ఆశించకుండా సేవ చేయటం ) , సంపూర్ణంగా దేవునిపైనే ఆధారపడి జీవించడం లో దేవుడు ఖచ్చితంగా ఉండి తీరుతాడు. అతని మాట దేవుని వాక్కు,అతను ఉండేదే దేవాలయం.

నా మనసులో ఎప్పుడూ దేవుడితో యుద్ధం చేస్తుంటాను ..ఇప్పటికీ ..అందులో ఖచ్చితంగా విజేతను నేనే . 
మొదటిలో సర్ గురించి ఏమీ తెలియదు . తరువాత సర్ చెప్పే సత్సంగం కి వెళ్ళేవాడిని. కాని సర్ ని ఇతరుల దగ్గర విమర్శించేవాడిని . ఒక రోజు ఒక కల వచ్చింది . ఆ కల లో ఇరు వైపులా సరస్వతి, లక్ష్మీదేవి ఉండగా మధ్యలో సర్ నడుస్తూ వస్తున్నారు. నెమ్మదిగా సర్ గురించి తెలిసింది – ఆయన ఎవ్వరి దగ్గరా డబ్బులు తీసుకోరు, ఎవ్వరు వండినది తినరు,వెంకయ్య స్వామి అజ్ఞానుసారం ఊరు విడిచి వెళ్ళరు,లాభం ఆశించకుండా తక్కువ రేటు కే మహాత్ముల పుస్తకాలు ప్రచురించి అమ్ముతారు . దేవునిమీదే ఆధారపడి జీవిస్తున్నారు అని అర్ధమైంది. ఇంకా ఆసక్తి పెరిగింది .
అయినా ,దేవుడు లేదా గురువు ఎవరికో ఇచ్చే అనుభవాలు నేను ఎందుకు నమ్మాలి ? నాకు కావాలి కదా ! అసలే నాకు అవగాహన , తెలివితేటలు అంతంత మాత్రం . అందరూ సామాన్యంగా ఆలోచించే దానికి ఒకోసారి చాలా విరుద్ధంగా కూడా ఉంటాయి . అసలు సర్ చెప్పింది ఎందుకు వినాలి ? ఉదాహరణకు , సర్ నాకు బయట ఇడ్లీలు రెండు మూడు తినమంటే , నేను 15 or 18 తినే వాడిని. హారతులు పాడితే చాలా చిరాకు. కాని, పోను పోను సర్ మాటలు నామీద మంత్రాలు లా పనిచేసాయి . వాటినుంచి తప్పించుకోవటం నావల్ల కాలేదు .

నా నమ్మకానికి నిచ్చెనలు :

మొదటిలో సర్ లెటర్స్ రాస్తూ ఒక్కరితో అయినా సరే సత్సంగం చెయ్యమని చెప్పారు . బయట ఎక్కడా ఎవరు వండినవి తినవద్దు నువ్వే వండుకుని తిను అన్నారు. ఇక్కడి వెంకయ్య స్వామే అక్కడ (ఢిల్లీ ) నిజాముద్దీన్ రూపం లో ఉన్నారు అని చెప్పి దర్శించమన్నారు. సందేహాలకి లెటర్స్ ద్వారా సమాధానం చెప్పేవారు.
సాయిబాబా సమాధిని , ఏదైనా దేవుని విగ్రహాన్ని గాని పుజించగలం, నమ్మగలం. కాని ,మామూలుగా కనిపించే, మాట్లాడే మనిషి ని దేవుడిగా నమ్మటం, దివ్యత్వం గమనించడం ఎలా ? ఇప్పట్లో ఎంతోమంది నకిలీ GODMAN లు ఉన్నారు కదా !

# తర్వాతి కాలంలో శ్రీ సుబ్బరామయ్యగారు గురించి నగేష్ పంచుకున్న అనుభవాలు

సర్ పై నా నమ్మకం - ప్రార్ధన , దానికి నిదర్సనం, అప్పుడు కొంచెం నమ్మకం, కొంచెం అనుమానం, మళ్ళీ టెస్ట్ చెయ్యటం,మళ్ళీనిదర్సనం ,మళ్ళీ నమ్మకం ,మళ్ళీప్రార్ధన ...ఇలా STEP BY STEPజరిగింది . ఒక్కసారిగా జరగలేదు. అంత పుణ్యం లేదు కదా .

సర్ నాకు ఢిల్లీ లో ఉన్నపుడు నిజాముద్దీన్ దర్గా ని నియమపుర్వకంగా ఒకే టైం లో దర్శించమని చెప్పారు. అప్పటికి సర్ పై ఏ నమ్మకం లేదు.కాని చెప్పింది చేయాలి అనిపించి చేస్తుండగా , ఒకసారి ఉద్యోగం , ఇల్లు రెండూ మారటానికి దేవుడి నుంచి సమాధానం కావాలి అని గురుచరిత్ర పారాయణ చేస్తున్నాను. పారాయణ మూడవరోజు నిజాముద్దీన్ దర్గా నుంచి వస్తుండగా మనసులో చాల ధృడంగా దేవుడి నుంచి ముడురోజుల్లో సమాధానం రావాలి అని అనుకుంటూ మళ్ళీ వెంటనే , ముడురోజులెందుకు, ఏం ? ఈరోజు ఇవ్వాలేడా అని చాల తీవ్రంగా అనుకున్నాను. రెండు గంటల్లో ప్రసాద్ నుంచి ఫోన్ వచ్చి 'సర్ నీకు జాబ్ RESIGN చేయ్యమంటున్నారు' అని సర్ తో మాట్లాడమంటే సర్, నగేష్! నీకు జీతం ఎంతిస్తున్నారు? ఏం, ఆ డబ్బులు ఇక్కడ సంపాదించ లేవా అని ఇంకా చెప్పారు.ఢిల్లీ లో, మనసు లోని నా ప్రార్ధన సర్ కి ఎలా తెలిసింది ?
ఇక్కడి నుంచి సర్ మనలా మామూలు మనిషి కాదు అని నిరూపణ అయింది .

నా గురువు ఎవ్వరో తెలియపరచమని దేవుడికి ప్రార్ధించి గురుచరిత్ర పారాయణ చేశాను.సర్ ,కలలో కనిపించారు.కలలో సర్ పొట్టపై నా తల ఉంచాను,మంత్రాలు వినిపిస్తున్నాయి . నేను ఒక మంత్రం చెప్తే సర్ అవును అన్నారు.సర్ తో ఈ విషయం చెప్పాను . సర్ , చిరునవ్వు నవ్వారు. ఇంక నాగురువు సారే అని అర్ధమయింది.
ఏపని ఐనా సరే మొదలు పెట్టడానికి ముందు సర్ కి చెప్పి స్టార్ట్ చెయ్యడం అలవాటు అయిపోయింది . ఒక విధంగా సర్ తనకు తనే PROOFS ఇచ్చి విశ్వాసం కల్పించారు. చాలా సార్లు నేను సర్ ని మనసులో టెస్ట్ చేసేవాడిని..అది నా విశ్వాసానికి కూడా టెస్ట్. సర్ దగ్గర నుంచి ఆదివారం రాత్రి బయలుదేరి బెంగళూరు బస్సు పట్టుకోవాలి. గొలగమూడి లో రాత్రి 8.30 తరువాత ఆటోలు దొరకటం కష్టం.కాని నాకు పది గంటలు దాటినా సరే ఎదో ఒక లా వెహికల్స్ దొరికేవి. అవి చెప్తే ఒక పుస్తకమే అవుతుంది  . సర్ కి ఒక సందర్భం లో ఆవిషయం చెప్తే లేటు గా బయలుదేరి వెంకయ్యస్వామికి ఇబ్బంది పెట్టకూడదు అన్నారు. అంటే స్వామి నాకోసం వెహికల్స్ ఉంచుతున్నారు అని చెప్పటమే కదా ....!

GENPACT కంపెని లో పని చేస్తుండగా ఐఐఎం కోర్స్ ఒకటి సర్ జాయిన్ అవమాన్నారు.(నేను అడిగాను).
కాని ఎంత చిత్రమో ఫైనల్ ఎగ్జామ్స్ డేట్స్ కూడా మర్చిపోయాను. అంతకు ముందు రెండు వారాలు నుంచి నువ్వు చదవటం లేదు అని అంటున్నారు. నేను ఇప్పుడేం చదవాలి అనుకుంటున్నాను కాని ఎగ్జామ్స్ గురించి పూర్తిగా మర్చి పోయాను. తరువాత శనివారం ఉదయం సర్ నన్ను గుడి ముసినంత వరకు ప్రదక్షిణలు చెయ్యమన్నారు. హ్యాపీ గా వెళ్లి మొదలు పెట్టాను.మధ్యాహ్నం ముయ్యలేదు , రాత్రి కూడా ముయ్యలేదు ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకి మూసారు. (అప్పట్లో శనివారం గుడి ముసేవారు కాదు...నాకు తెలియదు ) ప్రదక్షిణాలు కంప్లీట్ చేసి సర్ దగ్గరకు వచ్చాను.మరుచటి రోజు ఉదయం ఆఫీస్ ఫ్రెండ్ నుంచి ఫోన్ వచ్చింది. నగేష్ HOW IS THE PREPEATION ? ARE YOU READY FOR THE EXAM ? అని. అంతే మైండ్ బ్లాంక్ ఐపోయింది . కొన్ని వారాలునుంచి వెతుకుతున్న కోర్స్ MATERIAL వెను వెంటనే దొరికింది. ఆఫీసుకి చేరేలోపు రెండు గంటలు చదివాను. ABOVE AVERAGE గ్రేడ్ తో ఎగ్జామ్స్ పాస్ అయ్యాను.నేనే మర్చి పోయిన పరిక్షలు సర్ హెచ్చరించి చదవమనడం ఇంకా , ఐనా సరే గుర్తు రాకపోతే సర్ దీక్ష చేయించి నన్ను పాస్ చేయించడం సర్ అనుగ్రహం కాదా ?

**గమనిక**
ఎవరైనా ఈ e-magazine లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు
saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

# తర్వాతి కాలంలో శ్రీ సుబ్బరామయ్యగారు గురించి నగేష్ పంచుకున్న అనుభవాలు

అసలు నాకు జాబ్ రావటమే సర్ అనుగ్రహం . ఎలా అంటే, బెంగుళూరు వచ్చినతరువాత GENPACT లో 6 నెలలు ఐనా HRరౌండ్ కాలేదు.హోల్డ్ లో పెట్టేసారు.సర్ సడన్ గా ఫోన్ చేసి నగేష్,నువ్వుగొలగమూడి రానక్కరలేదు, దగ్గరగా ఉండే గుడిలో ద్రవాహారం తీసుకుని ఉదయం నుంచి రాత్రి వరకు ప్రదక్షిణాలు చెయ్యి అన్నారు.నువ్వు జాబ్ రావాలి అని కోరుకోవాలి కోరుకోక పోతే ఎలా అన్నారు.ఇంకా... "నువ్వుఅక్కడ ఎలా ప్రదక్షిణాలు చేస్తావో నేను ఇక్కడ (గొలగమూడి)నుంచి చూస్తుంటాను" అన్నారు. నాకింక చాల అననందం వేసింది. చెప్పింది (ప్రదక్షిణాలు) చెయ్యటం నాపని – నా బాధ్యత సర్ పని.నేనింక టెన్షన్పడక్కరలేదు .అనుకుని ఒక రోజు అలా అతికష్టం మీద కూర్చోకుండా ఉదయం నుంచి రాత్రి గుడి మూసినంత వరకు కంప్లీట్ చేశాను. సర్ కి ఫోన్ చేసి చెప్తే ఒక రోజు గ్యాప్ తీసుకుని మళ్ళీ ఇంకో రోజు చెయ్యమన్నారు.అలానే చేసి ఫోన్ చేసి చెప్పాను .అప్పుడు సర్ కొంచెం కోపంగా , ఒక రోజు చేస్తాను, రెండు రోజులు చేస్తాను అని కాదు, జాబ్ వచ్చినంత వరకు రోజు మార్చి రోజు అలానే చెయ్యాలి అన్నారు.సర్ అంత ప్రేమ తో చెప్పేసరికి నేనన్నాను " సార్ ! నాకు వెంకయ్యస్వామి,భరద్వాజ మాస్టర్ ఎంచేసారో తెలియదు కాని మీరు మాత్రం చాలా చేస్తున్నారు అన్నాను.సర్, "సుబ్బరాయుడు ,భరద్వాజ మాస్టారు ,వెంకయ్యస్వామి,పేరు కాదు ఒకే దివ్య చైతన్యం , అన్నీ వేరుగా లేవు"అన్నారు. సర్ ఒక్కసారి అంత డైరెక్ట్ గా చెప్పేసరికి ఆశ్చర్యం,ఆనందం రెండూ కలిగాయి – ఎందుకంటే సర్, అసలు ఎవ్వరు వచ్చినా నేనేం చేస్తాను , నేనేమైనా దేవుడినా ? వెంకయ్య స్వామికి చెప్పుకోండి అంటారు.

ఇంక నా non stop ప్రదక్షిణాలు మొదలు పెట్టాను (మధ్యలో బ్రేక్ ఉండకూడదు కాబట్టి 1 or 2 చిన్న పెరుగు పేకట్ లు నా ఫుడ్ . తరువాత తెలిసింది నేను 48 kg లు అయ్యాను అని ). కేవలం 7 or 8 వ రోజు ప్రదక్షిణాలు చేస్తుండగా కంపెనీ నుంచి ఫోన్ వచ్చింది. Congratulations Nagesh! you are selected as Busuness analyst అని. ఇది పూర్తిగా సర్ కృపే. ఏమాత్రం నా తెలివితేటలు , అర్హతల వల్ల కానే కాదు.

ఒకసారి మా నాన్న గారికి సీరియస్ గా ఉందని వెంటనే బయలుదేరి రమ్మని ఫోన్ వచ్చింది.బేగ్ సర్దుకుని విమానం ఎక్కడానికి తయారయాను.వెంటనే సర్ కి ఫోన్ చేసి విషయం చెప్పాను . నువ్వు వెళ్లి ఎంచేస్తావు ?
ఇంజక్షన్ చేస్తావా ? అన్నారు. అర్థం కాలేదు.ఈయనేంటి సీరియస్ గా ఉందంటే సరదాగా తీసుకుంటున్నారు .
నాకు అసహనం వచ్చింది .క్లియర్ గా చెప్పండి సర్ ఏంచేయ మంటారు 'వెళ్ళాలా వద్దా' అన్నాను. ఒక రెండు రోజులు చూడు అప్పుడు అవసరం ఐతే వెళ్లువు లే అన్నారు. ఎమర్జెన్సీ లో, తరువాత ICU లో ఉంచి ఒక రోజు తరువాత బాగుందని పంపేసారు. హార్ట్ స్ట్రోక్ వచ్చింది , మీకు తెలియలేదా అని మా తమ్ముడికి అడిగారు. మా నాన్న గారికి టెస్టులు అన్నీ చేసిన ,వారం తరువాత రిపోర్ట్లు చూసి అన్నారంట ఈయన ఇంకా భూమి మీద ఉన్నాడా అని. అప్పటికి మా నాన్నగారు చాలా కులాసాగా ఉన్నారు. మన కర్మ ఫలితాలు నిజమైన గురువు కు ఎగతాళి గానే ఉంటాయి ఎందుకంటే వారికి అవి చిన్నపిల్లల ఆటలు.

ఇంకా చాలా విషయాల లో సర్ నేను ప్రార్థించ కుండా నే కాపాడే వారు. అవి అనుభవానికి వచిన్తరువాత తెలిసేది.
అలాంటి ఒక చిన్న విషయం చెప్పి ఇప్పటికి ముగిస్తాను. ఢిల్లీ రైల్వేస్టేషన్లో ట్రైన్ కోసం నిలుచున్నాను. ఒక 13 or 14 సం .ల పిల్లవాడు వచ్చి ఒక బలిష్టంగా ఎత్తుగా ఉన్న యువకుణ్ణి చూపించి హిందీ లో చెప్పాడు- ఆతను నీ పర్స్ దొంగతనం చేసాడు అని , నా చేయి పట్టుకుని అతని దగ్గరకు తీసుకెళ్ళి అతన్ని నా పర్స్ అడిగి తీసుకుని నాకు ఇచ్చాడు. అసలు నా పర్స్ పోయిన సంగతి నాకేమాత్రం తెలియదు. చెక్ చేస్తే నా పర్సు లేదు . మళ్ళీ ఇలా చెప్పాడు " నువ్వు ఇక్కడుంటే అతను నీ దగ్గర పర్స్ లాక్కుంటాడు" అని నన్ను దూరంగా తీసుకుని వెళ్లి వదిలిపెట్టాడు. నాకు చాలా ఆశ్చర్యం వేసింది . ఆ యువకుడు నన్ను , ఆ పిల్లాణ్ణి కలిపి కొట్టగలడు . కాని బుద్ధి గా ఒక్క మాట మాట్లాడకుండా ఎలా పర్స్ ఇచ్చేసాడు ? ఎవరు ఆ పిల్లాడు ?
భరద్వాజ మాస్టారు గారు చెప్పిన "నీకు అవసరం ఐనది చేస్తాను, కోరినవి కాదు" అని (ఎవరికో ) చెప్పిన వాక్యం నాకు సుబ్బరామయ్య సర్ చెప్పలేదు కాని నువ్వు ఆత్మీయుడవు అన్నారు . నాకు అవసరం ఉన్నపుడు నేను తలచక పోయినా సర్ సృష్టి మొత్తం తానే అయి నడిపిస్తున్నారు . నా అవసరం తెలుసుకోగలగటం, మా నాన్నగారి ఆరోగ్యానికి భరోసా ఇవ్వగలగటం,నా చేత ప్రదక్షిణాలు చేఇంచి JOBవచ్చేటట్లు చేయించటం ...వీటన్నిటిలో సర్ సర్వవ్యాపకత్వం, సర్వసమర్ధత్వం , సర్వవ్యాపకత్వం క్లియర్ గా కనిపిస్తున్నాయి.

నాగేష్.K.
బెంగుళూరు

# మా ప్రచురణలు

గ్రంథములు కావలసిన వారు http://saimastersevatrust.org/ కి వెళ్లి "Downloads" సెక్షన్ లో కావలసిన గ్రంథాన్ని download చేసుకోగలరు

| | | |
|---|---|---|
| 1 | అవధూత లీల – (భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వారి జీవిత చరిత్ర) | 40 రూ॥ |
| 2 | అవధూత లీల (ఇంగ్లీషు) Avadhuta Leela in English | 30 రూ॥ |
| 3 | అవధూత లీల (తమిళం) Avadhuta Leela in Tamil | 50 రూ॥ |
| 4 | అవధూత బోధామృతం - శ్రీ స్వామివారి బోధలు | 15 రూ॥ |
| 5 | శ్రీ స్వామి సన్నిధి – శ్రీ స్వామి వారితో వారి సేవకుల అనుభవాలు | 15 రూ॥ |
| 6 | భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి (ఇంగ్లీషు, చిన్నది) Bhagavan Sri Venkayya Swami(small) | 5 రూ॥ |
| 7 | శ్రీ వెంకయ్యస్వామి (తమిళం, చిన్నది) Sri Venkayya Swami in Tamil (Small Book) | 5 రూ॥ |
| 8 | గురుస్మృతి | 7 రూ॥ |
| 9 | చూచి నేర్చుకో | 8 రూ॥ |
| 10 | శ్రీ మాష్టారుగారి బోధామృతం (నాకు తెలిసిన మాష్టారు(1,2భాగములు)-శ్రీ మాష్టారి మంచిమాట) | 40 రూ॥ |
| 11 | శ్రీ ధునివాలాదాదా చరిత్ర | 15 రూ॥ |
| 12 | శ్రీ శివనేశన్ స్వామీజీ దివ్యచరితము | 12 రూ॥ |
| 13 | శ్రీ బూర్లె రంగన్నబాబుగారి దివ్యచరితము | 8 రూ॥ |
| 14 | శ్రీమాధవదాసుగారి దివ్యచరిత్ర | 4 రూ॥ |
| 15 | శ్రీ పూండి స్వామి వారి దివ్యచరిత్ర | 15 రూ॥ |
| 16 | శ్రీ ఉగ్ర దర్గాస్వామి వారి దివ్యచరిత్ర | 5 రూ॥ |
| 17 | శ్రీ సరోపా గారి జీవిత చరిత్ర | 2 రూ॥ |
| 18 | వార్తాలాపము | 150 రూ॥ |
| 19 | దైవం మానుష రూపేణ (దర్గాస్వామి చరిత్ర) | 30 రూ॥ |
| 20 | శ్రీ తాంబళ్లిబాబా గారి దివ్యలీలలు | 7 రూ॥ |
| 21 | శ్రీ వెంకయ్యస్వామి ఆరతులు | 5 రూ॥ |
| 22. | శ్రీ శ్రీ శ్రీ వల్ల మస్తాన్‌బాబా గారి దివ్యలీలలు | 4 రూ॥ |

## 1 రూపాయి పుస్తకములు

1. శ్రీ వెంకయ్యస్వామి పూజ
2. శ్రీ స్వామివారి భజన పాటలు
3. నమ్మలేని నిజ సత్యాలు
4. నమ్మినవారికి సొమ్ము - నమ్మకుంటే దుమ్ము
5. స్మృతిమాత్ర ప్రసన్నాయ నమః
6. స్మృతి రహిత ప్రసన్నాయ నమః
7. సర్వ సమర్థుడు
8. వెన్నెలపూలు – శ్రీ వెంకయ్యస్వామి దివ్యత్వం
9. దివ్యలీలలు
10. బోధ యజ్ఞాయనమః
11. ధర్మమూర్తి
12. పిలిచిన పలికే దైవం
13. శ్రీ స్వామికృప
14. సాధనబోధ
15. వాళ్ళు వుండేదాన్ని ఇక్క కదయ్యా మనసుండేది
16. స్వామి అనుగ్రహము
17. మాష్టరుగారి సత్సంగము
18. అమృత వాక్కులు
19. మృత్యువుపై భువన విజయము
20. శ్రీ భరద్వాజగారితో భక్తుల అనుభవాలు
21. శుద్ధ చైతన్యమే ఆనైన పూజ్య శ్రీ భరద్వాజ మాష్టారు గారు
22. శ్రీ మాష్టరు చూపిన సాయి మార్గం
23. శ్రీ దర్గాస్వామి వారి చరిత్ర – 2వ భాగము
24. శివుని ఆజ్ఞ
25. శ్రీ మాయి అమ్మ
26. శ్రీ కృష్ణయ్య స్వామి దివ్య చరిత్ర